జనగామ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

కొనుగోళ్ల లో సమస్యలు సృష్టిస్తే చర్యలు

- ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులపై ఫిర్యాదు చేయాలి
- టోల్‌ఫ్రీ నంబర్ 8919288991ను వినియోగించుకోవాలి
- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ రూరల్, ఏప్రిల్ 12 : ధాన్యం కొనుగోళ్లలో దళారులు ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు విక్రయించే ధాన్యాన్ని అధికారులు పర్యవేక్షిస్తారని, ఎవరైనా సమస్యలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు ఏమైనా ఇబ్బందులుంటే కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఉచిత టోల్‌ఫ్రీ నంబర్ 8919288991ను వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 195 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు మద్దతు ధరగా రూ. 2,203, సాధారణ రకం రూ. 2,183 చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా రైతులకు సంబంధిత అధికారులు అవగాహన కల్పిస్తున్నారని ఆయన వివరించారు. ఈ మేరకు జిల్లాలోని 62 రైతు వేదికలలో వ్యవసాయ అధికారులతో సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. ధాన్యంలో 17శాతంలోపు తేమ ఉండాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్లను మార్కెట్‌లో ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉల్లోజు వినోద్‌కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి రోజారాణి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు చేయూత

జనగామ ఎమ్మెల్యే పల్లా రూ.25 వేలు విరాళం



విరాళాన్ని అందిస్తున్న రమేశ్‌యాదవ్

రఘునాథపల్లి, ఏప్రిల్ 12 : మండలంలోని ఫత్తేషాపురంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రూ.25వేలు విరాళంగా అందించారు. ఈ మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘానికి నగదు అందజేశారు. రమేశ్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు మాజీ సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. మహానేతల ఆశయాల సాధనకు యువజన సంఘం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కందుకూరి ప్రభాకర్, ఎంపీటీసీ శాగ నాగరాజు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు యామంకి కృష్ణ, నరేందర్‌రెడ్డి, మోహన్‌రావు, చంద్రారెడ్డి, వేముల అంజయ్య, సునీల్, గడ్డం మధు, జనార్దన్, ఎలేందర్, గుజ్జుల ఏలయ్య, శాగ యాదగిరి, రామనర్సయ్య, గాజుల అనిల్, రాజు, సందుపట్ల ప్రశాంత్, గడ్డం అనిల్, గణేశ్, ఆనందం పాల్గొన్నారు

ఉద్యమస్ఫూర్తితో బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయానికనుగుణంగా ముందుకెళ్లాలి
- సన్నాహక సమావేశాల్లో నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

చిన్నపెండ్యాలలో మాట్లాడుతున్న జనగామ యాదగిరి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 12 : ఉద్యమ స్ఫూర్తితో పోరాడి తెలంగాణను సాదించుకున్న మనం పార్లమెంట్ ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఘన విజయానికి కృషి చేయాలని నేతలు పిలుపునిర్చారు. శుక్రవారం మండలంలోని నాలుగు క్లస్టర్లో జనగామ ఎమ్మెల్యే, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశంలో చేర్యాల మున్సిపల్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయమాటలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి డిపాజిట్ దక్కకుండా గుణపాఠం చెప్పాలని పిలుపునిర్చారు. బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టితో గెలిపించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చేర్యాల పట్టణ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, రైతుబంధు సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ రమణారెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, బొడిగం చంద్రారెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, కుడా మాజీ డైరెక్టర్ ఆకుల కమార్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, నాయకులు ఇనుగాల నర్సింహారెడ్డి, అక్కనపల్లి బాలరాజు, కనకం గణేశ్, మారపల్లి ప్రసాద్, కుంభం కుమార్, మునిగెల రాజు, ఊరడి లింగం, గట్టు పావని, మునిగెల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి..

చిల్పూరు, ఏప్రిల్ 12 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఘన విజయానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పార్టీ నేతలు కోరారు. శుక్రవారం చిల్పూరు మండలం క్లస్టర్-3లోని చిన్నపెండ్యాల, రాజవరం, వంగాలపల్లి, నష్కల్ గ్రామాల్లో పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. జనగామ ఎమ్మెల్యే, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అదేశానుసారం మండల ఇన్‌చార్జి జనగామ యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి, జనగామ నియోజకవర్గ నాయకులు మేక సంతోష్, మలిపెద్ది మల్లేశం మాట్లాడారు. కారు గుర్తుపై పోటీ చేసిన కడియం శ్రీహరి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా గెలుపొంది అవకాశవాదంతో కాంగ్రెస్‌లో చేరారని నాయకులు మండిపడ్డారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అండగా ఉంటారని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎవరిని వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినా విజయం కోసం కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు గుంటి భీములు, ఆరూరి స్వామి, చిట్యాల దయాకర్, ఎండీ యాకూబ్‌పాషా, నాయకులు తాళ్లపల్లి జగన్నాథం, బత్తుల రాజన్‌బాబు, తాళ్లపల్లి క్రాంతి కుమార్, రంగు రవి, గుంపుల రవీందర్‌రెడ్డి, శాగ వెంకటేశ్వర్లు, మోటం రాములు, పేరాల రాజమౌళి, ఎడ్ల శ్రీను, చిర్ర రాజు, అరూరి రవి చందర్ పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలి..

లింగాలఘనపురం, ఏప్రిల్ 12 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి భారీ మెజారిటీ అందించి పార్టీ సత్తా చాటాలని ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని నెల్లుట్ల, కుందారం, కిష్టగూడెం, చీటూరు, నేలపోగుల, వనపర్తి, వడిచర్ల, కొత్తపల్లి, పటేలుగూడెం గ్రామాల్లో శుక్రవారం జరిగిన పార్లమెంటు సన్నాహక సమావేశాల్లో ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వరంగల్ పార్లమెంటు బరిలో బీఆర్ఎస్ నుంచి అభ్యర్థిగా ఎవరిని ప్రకటించినా మండలంలో భారీ మెజార్టీ ఇస్తామన్నారు.

కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారని ఆమె విమర్శించారు. అలాంటి వ్యక్తులకు ఈ ఎన్నికలో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సమావేశాల్లో బీఆర్ఎస్ జనగామ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, ఎంపీటీసీ గండి మంగవ్వయాదగిరి, నాయకులు ఉడుగుల భాగ్యలక్ష్మి, పానుగంటి ప్రవీణ్, ధర్మపురి శ్రీనివాస్, గాదెపాక విష్ణు, జాగిళ్లపురం యాదగిరి, జనగామ యాదగిరి , నరసింహ, మరాటి యాదగిరి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయా క్లస్టర్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో మండలంలో సమావేశాలను నిర్వహించారు. జఫర్‌గఢ్, ఓబులాపూర్, ముగ్ధంతండా, తమ్మడపల్లి(జీ), హిమ్మత్‌నగర్, తిమ్మాపూర్, కూనూరు, ఉప్పుగల్లు గ్రామాల్లో నిర్వహించిన సమావేశాలకు బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఓబులాపూర్‌లో నిర్వహించిన సమావేశానికి క్లస్టర్ ఇన్‌చార్జి, స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తాటికాయల వరుణ్, నర్మెట జడ్పీటీసీ శ్రీనివాస్ హాజరయ్యారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా మొగలగాని రాజబాబును ఎన్నుకున్నారు. తిమ్మాపూర్, హిమ్మత్‌నగర్ గ్రామాల క్లస్టర్ ఇన్‌చార్జి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెంతల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి హిమ్మత్‌నగర్ ఎంపీటీసీ యారనీలమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కూనూరులో నిర్వహించిన సమావేశానికి పార్టీ మండలాధ్యక్షుడు జయపాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కొందరు స్వార్థ రాజకీయాలతో బీఆర్ఎస్‌ను వీడినా పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. పార్టీకి ద్రోహం చేసిన వారికి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, మతతత్వ బీజేపీతో ఒరిగేదేమీ లేదని వారు తెలిపారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సర్పంచ్‌ల ఫోరం నర్మెట మండల మాజీ అధ్యక్షుడు రామిని శివరాజు, ఉపాధ్యక్షుడు పిట్టల రాజు, శ్రీను, ఎస్సీసెల్ జఫర్‌గఢ్ మండల అధ్యక్షుడు గబ్బెట కొమురయ్య, నాయకులు కోత్వాల కుమార్, గోలి కవిత, పులి ధనుంజయ్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ నజీర్, రమేశ్ పాల్గొన్నారు.

చిల్పూరు : రాజవరంలో మాట్లాడుతున్న ఎడవెల్లి కృష్ణారెడ్డి

లింగాలఘనపురం : కిష్టగూడెంలో మాట్లాడుతున్న ఎంపీపీ చిట్ల జయశ్రీ

జఫర్‌గఢ్ : తమ్మడపల్లి(జీ)లో జరిగిన సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

చుక్కా రామయ్యతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

చుక్కా రామయ్యను కలిసిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్, ఏప్రిల్ 12: ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ చుక్కా రామయ్యను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని నివాసంలో చుక్కా రామయ్య నుంచి ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను యశస్వినీరెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ నియోజకవర్గంతోపాటు పాలకుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు. ఆమె వెంట డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్‌రావు, గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

బచ్చన్నపేట, ఏప్రిల్ 12 : మండల కేంద్రానికి చెందిన జిల్లా నారాయణ, విజయమ్మ కుమారుడు జిల్లా హరికిషన్, శ్రీనివాస్ తన తండ్రి జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో చలివేంద్రాన్ని ఎంపీటీసీలు రాధాఎల్లయ్య, పుష్పా బాలకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, శ్రీను, దాచేపల్లి రాజయ్య, దాసపల్లి అశోక్, ఎద్దు నాగయ్య, రాజు, గాలిరెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

మాజీ మంత్రి టీ హరీశ్‌రావు

మాజీ మంత్రి హరీశ్‌రావుతో సేవెల్లి సంపత్

లింగాలఘనపురం, ఏప్రిల్ 12 : పార్టీకి కార్యకర్తలే పునాదులని, వారికి ఎల్లప్పుడూ బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మండలంలోని వనపర్తికి చెందిన కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవెల్లి సంపత్ శుక్రవారం హైదరాబాద్‌లో హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలంగా ఉందన్నారు. కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరి బీఆర్ఎస్‌కు ద్రోహం చేశారన్నారు. దీనిని ప్రజలు క్షమించరని, కొందరు పార్టీ నుంచి వెళ్లిపోయినంత మాత్రాన బీఆర్ఎస్ బలహీనపడదన్నారు. ఈ నేపథ్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పార్టీ అధినేత కేసీఆర్ నియమించారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ లభించేలా కృషి చేయాలని హరీశ్‌రావు కోరారు.

విరాళం అందిస్తున్న దాతలు

కల్యాణ మండపానికి రూ.లక్ష విరాళం

బచ్చన్నపేట, ఏప్రిల్ 12 : మండల కేంద్రంలోని శివభక్త మార్కండేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న కల్యాణ మండపానికి గ్రామానికి చెందిన మంగళంపల్లి మహాలక్ష్మి, కృష్ణమూర్తి దంపతులు రూ.లక్షా116 విరాళంగా ప్రకటించారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా తమవంతు విరాళం అందిస్తున్నట్లు తెలిపారు. పూజారి గణపురం ఆనంద్ మాట్లాడుతూ దాతలు ముందుకు వస్తే ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంగళంపల్లి కృష్ణమూర్తి, మచ్చ నరేందర్, బేతి కృష్ణమూర్తి, పెండెం నాగేశ్, వేముల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యూసీసీఆర్ఐ(ఎంఎల్) నేత గంగాధర్ మృతి

దేవరుప్పుల, ఏప్రిల్ 12 : మండలంలోని కోలుకొండకు చెందిన యూసీసీఆర్ఐ నాయకుడు, గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న గోల గంగాధర్ అనారోగ్యంతో మృతి చెందారు. గంగాధర్ విద్యార్థి దశ నుంచి కమ్యూనిష్టు భావాలతో డీఎస్‌వో సంస్థలో పనిచేశారు. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుంచి బరిలో నిలిచారు. కొంత కాలంగా టీబీ వ్యాధితో బాధపడుతున్న గంగాధర్ శుక్రవారం మృతి చెందారు. మృతదేహానికి యూసీసీఆర్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్రె సత్యనారాయణ, యాదాద్రి జోన్ కో-ఆర్డినేటర్ జేరిపోతుల ఉపేందర్, సీపీఐఎంఎల్ మాస్ లైన్ నాయకుడు గడ్డం సదానందం, నల్ల పెదమైసయ్య నివాళులర్పించారు.

ధ్వజ స్తంభ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న అర్చకులు, దాతలు

ధ్వజస్తంభ ఏర్పాటుకు భూమి పూజ

దేవరుప్పుల, .ఏప్రిల్ 12 : మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ఏర్పాటుకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. అర్చకుడు పెద్దాపురం వేంకటేశ్వరశర్మ నేతృత్వంలో ధ్వజస్తంభ దాతలు మునగాల ఉమాప్రకాశ్ సోదరులు పూజలు చేశారు. ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు గ్రామంలో శివకల్యాణోత్సవాలు(ఉప్పుల మల్లన్న జాతర) జరుగుతాయి. పాత ధ్వజస్తంభం స్థానంలో ఈ నెల 26న కొత్తది ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు బూత్కూరు రాంమోహన్‌రెడ్డి, బెలిదె నర్సయ్య, కాసారపు సోమారెడ్డి, నడిదె వెంకట్‌రెడ్డి, నడిదె యాదవరెడ్డి, ఈదునూరి సుధాకర్‌రెడ్డి, బూత్కూరు అశోక్‌రెడ్డి, కారుపోతుల సందీప్, పెద్దాపురం శాంతమ్మ, మేస్త్రీ ఇస్తారి పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

లింగాలఘనపురం, ఏప్రిల్ 12 : ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం .. మండల కేంద్రానికి చెందిన దేవరాయ భిక్షపతి(బుచ్చయ్య) (59) కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు నెలకొనడంతో మనస్తాపానికి గురై శుక్రవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : సీఐ

సీజ్ చేసిన వాహనాలు

కొడకండ్ల, ఏప్రిల్ 12 : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో నిబంధనలు పాటించాలని, దీనిని అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. నిబంధనలు అతిక్రమించిన డీసీఎం, ట్రాక్టర్, రెండు కార్లు, టాటా ఎస్, ఆటో, రిజిస్ట్రేషన్ నంబర్ లేని రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బీ శ్రావణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం తరలింపులో వేగం పెంచాలి

బచ్చన్నపేట , ఏప్రిల్ 12: కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించడంలో వేగం పెంచాలని ఎంపీడీవో రఘురామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని రెండు, మూడు రోజుల్లో కాంటాలు పెట్టాలని, గన్ని సంచుల కొరత లేకుండా చూడాలని ఆయన సూచించారు. దళారులను అశ్రయించి రైతులు మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. అనంతరం కొన్నె, కేశిరెడ్డిపల్లి, పోచ్చన్నపేట, కట్కూర్, నాగి రెడ్డిపల్లి, బచ్చన్నపేట లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో బాలస్వామి, సీసీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలతోనే మద్దతు ధర

బచ్చన్నపేట, ఏప్రిల్ 12 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని మండల వ్యవసాయాధికారి విద్యాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొన్నె, నాగిరెడ్డిపల్లి, కట్కూర్, మన్‌సాన్‌పల్లి, కేశిరెడ్డిపల్లి, పోచన్నపేట గ్రామాల్లో ఆయన పర్యటించి రైతులకు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు.

దేవరుప్పుల : దేవునిగుట్ట తండాలో మాట్లాడుతున్న పరశురాంనాయక్

లింగాలఘనపురం కొనుగోలు కేంద్రంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

హన్మంతాపూర్‌లో అధికారులతో మాట్లాడుతున్న రోహిత్‌సింగ్

నర్మెట, ఏప్రిల్ 12: ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తెలిపారు. మండలంలోని హన్మంతాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందన్నారు. ఆయన వెంట సివిల్ సప్లయ్ డీఎం హరిప్రసాద్, డీఎస్‌వో రోజారాణి, ఏఈఎం మదారపు రవి, సీసీ బత్తిని యాదగిరి, ఏఈవో అనిత, వీవోఏ కవిత పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

దేవరుప్పుల : నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని పాలకుర్తి వ్యవసాయ సహాయ సంచాలకులు పరశురాం నాయక్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 5క్లస్టర్ గ్రామాల్లో శుక్రవారం ధాన్యం కొనుగోళ్లు, నాణ్యతా ప్రమాణాలపై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. దేవునిగుట్ట తండాలో పరశురాంనాయక్ మాట్లాడుతూ దళారులను ఆశ్రయిస్తే మోసపోతారని తెలిపారు. ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఆయా క్లస్టర్ల ఏఈవోలు సాగర్, భాస్కర్, సాయికిరణ్, సంతోష్, అరుణశ్రీ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై అవగాహన

లింగాలఘనపురం, ఏప్రిల్ 12 : మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సంబంధిత అధికారులు శుక్రవారం సదస్సులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ధాన్యంలో సరైన తేమ శాతం ఉండేలా చూడాలని, తాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ.2203, బీ గ్రేడుకు రూ.2183 ధర చెల్లిస్తామని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. లింగాలఘనపురంలో నిర్వహించిన సదస్సులో సొసైటీ సీఈవో ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, ఏఈవో స్పందన, కొత్తపెల్లిలో ఏఈవో శ్రీనివాస్, నెల్లుట్లలో ఏఈవో అపూర్వ, కళ్లెంలో సొసైటీ సీఈవో మబ్బు మల్లేశం, ఏఈవో సౌజన్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745. NTW-00

PLOT FOR SALE

★HMDA Approved Affordable Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711. NT-721

FLAT FOR SALE

★Ready to move: 3BHK Flats for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711. NT-719

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధుల